24 JUN 2021 ANDHRA JYOTHI

## గవర్నర్‌కు మంత్రుల పేర్లు జాబితా

**● 27న ప్రమాణ స్వీకారం**



గవర్నర్‌కు మంత్రుల జాబితాను అందజేస్తున్న సీఎం

యానాం, జూన్ 23: పుదుచ్చేరి అసెంబ్లీకి సంబంధించి మంత్రుల పేర్లజాబితాను సీఎం రంగసామి ఖరారు చేశారు. ఈ మేరకు జాబితాను రాజ్‌నివాస్‌కు వెళ్లి గవర్నర్ తమిళసైకు అందజేశారు. ఎన్ఆర్, బీజేపీ నేతల మధ్య కుదిరిన ఒప్పందం మేరకు మూడు మంత్రుల పదవులు ఎన్ఆర్‌కు, రెండు మంత్రులు బీజేపీకి కేటాయించినట్లు తెలుస్తోంది. దీంతో 27వతేదీ సాయంత్రం కొత్త మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం కనిపిస్తోంది.

## యానాం మున్సిపల్ ఎన్నికల పోరుకు సన్నాహాలు

యానాం, జూన్ 23: యానాం నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల పోరుకు యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. నాలుగు నెలల్లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని పుదుచ్చేరి ప్రభుత్వాన్ని మద్రాస్ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో పుర సమరానికి యంత్రాంగం సమాయత్తమవుతోంది. ఎన్నికల కమిషనర్ థామస్ ఆదేశాల మేరకు యానాం పురపాలక సంఘంలోని 14వార్డుల ఓటర్ల జాబితాను ఆదివారం వరకు ప్రదర్శిస్తారు. ఈ జాబితాల్లో అభ్యంతరాలుంటే ఈనెల 27 సాయంత్రం అయిదు గంటల్లోగా తెలపాలని మున్సిపల్ కమిషనర్ జి.గౌరిసరోజ తెలిపారు.'

24 JUN 2021 ENADU

## కొవిడ్ బాధితులకు ఆర్థికసాయం అందించాలి

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా కరోనాతో చనిపోయిన వారి కుటుంబాలకు సీఎం సహాయనిధి నుంచి రూ.లక్ష చొప్పున ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎన్. రంగసామికి కోరినట్లు మాజీమంత్రి మల్లాడి కృష్ణారావు బుధవారం తెలిపారు. పలు అంశాలపై సీఎంతో మాట్లాడినట్లు చెప్పారు.

## కార్యాలయం తరలింపునకు నిర్ణయం

యానాం, న్యూస్‌టుడే: ప్రాంతీయ పరిపాలనాధికారి కార్యాలయంలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ కార్యాలయాన్ని పౌర కార్యాలయం రెండో అంతస్తులోకి తరలించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు పరిపాలనాధికారి అమన్ శర్మ తెలిపారు. రెండో అంతస్తులోని టౌన్‌ప్లానింగ్ కార్యాలయాన్ని మొదటి అంతస్తులోని బీడీవో కార్యాలయానికి మార్చనున్నారు.

SAKSHI 24 JUN 2021

24 JUN 2021

## కరోనా కేసుల తగ్గుముఖం

యానాం: నియోజకవర్గంలో బుధవారం 5 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా స్థానిక జీజీహెచ్ కోవిడ్ వార్డుల్లో 26 మంది, హోమ్ ఐసోలేషన్‌లో 45 మంది చికిత్సపొందుతున్నారు. గత కొన్ని రోజులుగా మరణాలు నమోదు కాలేదు. ఇప్పటివరకు 6,294 మంది చికిత్సపొంది రికవరీ అయినట్లు ప్రస్తుతం పాజిటివిటీ రేటు 3.21శాతం గా ఉందని వైద్యాధికారులు తెలిపారు. బుధవారం అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు వేసినట్లు ఆర్ఏఓ అమన్‌శర్మ తెలిపారు.

## ధ్రువపత్రాల జారీలో జాప్యం

యానాం: రెవెన్యూశాఖలో సిబ్బంది తక్కువగా ఉండటంతో ప్రజలకు సంబంధించి వివిధ సర్టిఫికెట్ల జారీలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని బుధవారం పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయంలో 9 మంది సిబ్బంది పదవీ విరమణ చేయడంతో మిగిలిన అరకొర సిబ్బందితో పనులు జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికుడు సబ్బతి శ్రీనివాసరావు ఆర్ఏఓ అమన్‌శర్మను కోరారు.